www.prajapaksham.in
# ప్రజాపక్షం
ప్రతి అక్షరం ప్రజల కోసం
స్తంభాద్రి | భద్రాద్రి
సోమవారం | 23 | ఫిబ్రవరి | 2026
పేజీలు : 6


## నార్కెట్‌పల్లిలో చంపి.. పాలేరులో పడేశారు...



- బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఛేదించిన కూసుమంచి పోలీసులు
- ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించిన ఏసీపీ తిరుపతిరెడ్డి

3లో..

# ఈ వెతలు తీరేదెన్నడో...?



- 22 మాసాలుగా అందని పింఛన్ బకాయిలు
- మనోవేదనలో పింఛన్‌దారులు
- ఇప్పటికీ ఖమ్మంజిల్లాలో ఆరుగురు మృతి

**ప్రజాపక్షం/ ఖమ్మం :** ప్రభుత్వ ఉద్యోగులకు అతి పెద్ద భరోసా పింఛన్. ఆర్థిక భరోసా పింఛన్ బకాయిల చెల్లింపు. సర్వీసులో ఉన్నప్పుడు కుటుంబ ఖర్చులు, ఇతరత్రా అవసరాలతో డబ్బు దాచుకున్న, దాచుకోకపోయినా ఉద్యోగ విరమణ తర్వాత పింఛన్ తో పాటు ప్రభుత్వం చెల్లించే పింఛన్ బకాయిలు ఆసరాగా ఉంటాయన్న భావన ప్రతి ప్రభుత్వ ఉద్యోగిలోనూ ఉంటుంది. ఇప్పుడు పింఛన్‌దారుల ఆలోచనకు ప్రభుత్వం గండి కొట్టింది. 22 మాసాలుగా పింఛన్ బకాయిలు చెల్లించకపోవడంతో పింఛన్‌దారులు తీవ్ర మనో వ్యధకు గురవుతున్నారు. ఇప్పటికే ఒక ఖమ్మం జిల్లాలోనే ఆరుగురు ప్రాణాలు కోల్పోయారు. తమ ఉద్యోగ కాలంలో దాచుకున్న మొత్తాన్ని ఇవ్వడంలో ప్రస్తుత ప్రభుత్వం వైఫల్యం చెందింది. సాధారణంగా ఉద్యోగి ఉద్యోగ విరమణ చేసిన రెండు నెలల లోపు మొత్తం బకాయిలను ప్రభుత్వం చెల్లించేది. 2024 ఏప్రిల్ మాసం నుండి ఉద్యోగ విరమణ చేసిన వారికి బకాయిల చెల్లింపులు జరగడం లేదు. రాష్ట్ర వ్యాప్తంగా 22 మాసాల కాలంలో సుమారు 15వేల మందికి పైగా ఉద్యోగ విరమణ చేశారు. ఇందులో అతి కొద్ది మంది పింఛన్ బకాయిల కోసం

మిగతా 2లో..

## ప్రజలకు అందుబాటులో ఉండండి



- కౌన్సిలర్లకు మంత్రి పొంగులేటి దిశా నిర్దేశం
- మున్సిపల్ చైర్‌పర్సన్‌గా అనిత బాధ్యతలు స్వీకరణ

**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఎన్నికల వరకే రాజకీయం గెలిచిన తర్వాత ఏ పార్టీవారైనా ప్రజా ప్రభుత్వం తరపున పేదవాడికి సేవ చేయాల్సిందేనని రాష్ట్ర రెవిన్యూ, గృహనిర్మాణ, సమాచారశాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం పెద్దతండాలోని మున్సిపల్ కార్యాలయంలో చైర్‌పర్సన్ పోకబత్తిని అనిత బాధ్యతల స్వీకరణలో ముఖ్య అతిథిగా మంత్రి పాల్గొన్నారు. అలాగే 32వార్డుల కౌన్సిలర్లను శాలువతో సత్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ప్రజలు నమ్మి ఓటేశారని, కేవలం కుర్చీలకే పరిమితం కాకుండా నిత్యం క్షేత్రస్థాయిలో ఉండాలని ఆదేశించారు. ప్రతి కౌన్సిలర్ వారంలో ఐదురోజుల, ఉదయం పూట రెండు గంటల తప్పనిసరిగా వార్డుల్లో పర్యటించాలన్నారు. ప్రతి పనికి నిధులు అవసరం లేదు, మీరు బాధ్యతగా తిరిగితేనే అధికారులు, సిబ్బంది పనితీరు మెరుగుపడుతుందన్నారు. ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే రోల్ మోడల్గా తీర్చి దిద్దుతానని, తాగునీటి సమస్యలు, మురికి నీరు నిలవకుండా చూడాలన్నారు. నాలాల కబ్జాలను అడ్డుకోవడంపై యుద్ధ ప్రతిపదికన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. 15రోజులలో మళ్లీ సమీక్ష నిర్వహిస్తానని, అప్పటికి ప్రతి వార్డు సమస్యపై కౌన్సిలర్లకు పూర్తి అవగాహన ఉండాలని సూచించారు. అనంతరం సత్యనారాయణపురంలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుడి గృహ ప్రవేశ వేడుకకు మంత్రి హాజరయ్యారు. నూతన గృహంలోకి అడుగుపెట్టిన కుటుంబ సభ్యులకు అభినందనలు తెలిపారు. ఆత్మీయంగా పట్టు వస్త్రాలను కానుకగా అందించారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్, కాంగ్రెస్, సిపిఐ కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# మిర్చి రైతులకు ఎండు తెగుళ్ల సెగ..!



- ఎకరాలు ఎండిపోయిన పంటలు
- దివాలాతీసిన అన్నదాతలు
- ప్రభుత్వం ఆదుకోవాలంటూ రైతులు ఆవేదన

**ప్రజాపక్షం/కరకగూడెం:** కరకగూడెం మండల పరిధిలోని వాణిజ్య పంటగా సాగుతున్న మిరపను అధికంగా పండిస్తారు. కానీ ప్రస్తుతం ఈ వంటకు ఎండు తెగులు సోకడంతో రైతులు

మిగతా 2లో..

# ఈ వెతలు తీరేదెన్నడో...?

(మొదటిపేజీ తరువాయి)



న్యాయస్థానాన్ని ఆశ్రయించడంతో ప్రభుత్వం తప్పనిసరి పరిస్థితుల్లో చెల్లించింది. ఉద్యోగ విరమణ తర్వాత వచ్చే మొత్తంలో పిల్లల భవిష్యత్తు, స్థిర నివాసాలు, పెళ్లిళ్లు ఇతరత్రా కార్యక్రమాలను నెరవేర్చుకునేందుకు ప్రణాళికలు తయారు చేసుకున్నారు. ప్రభుత్వం బకాయిలు చెల్లించకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పింఛన్‌దారులను చుట్టుముట్టాయి. ఆర్థికంగా వెసులుబాటు లేక పిల్లలను స్థిరపర్చలేక మనో వ్యధకు గురై ప్రాణాలు కోల్పోతున్నారు. ఖమ్మంజిల్లాలో వి. నారాయణరావుకు బకాయిలతో పాటు నెలవారి పింఛన్ కూడా రాకపోవడంతో ప్రాణాలు కోల్పోయాడు. ఇటీవల మాజీ ఎస్ఐ మైసయ్య మృతి అందరిని కలిచివేసింది. ఆర్థిక ఇబ్బందులకు గురై సరైన వైద్యం పొందలేక ప్రాణాలు కోల్పోయారు. ఆయన సతీమణి సైతం తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల సందర్భంగా పింఛన్‌దారులకు అన్ని కార్పోరేట్ ఆసుపత్రులలో నగదు రహిత వైద్యం అందిస్తామని హామీ ఇచ్చారు. కానీ ఇంత వరకు అమలు చేయలేదు. డిఏ చెల్లింపుల్లో కూడా పింఛన్ దారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. నెలవారీగా బిల్లు చేయాలని ఆదేశాలు జారీ కావడం పింఛన్‌దారులను తీవ్ర ఇబ్బందులు పెట్టడమేనని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పిఆర్‌సి పైన పింఛన్‌దారులు ఇబ్బందులు పడుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చడంలో సరైన రీతిలో వ్యవహరించడం లేదన్న ఆరోపణలు వినవస్తున్నాయి. ఈ బడ్జెట్ సమావేశాల్లోనైనా పింఛన్ దారుల బకాయిల చెల్లింపుకు సరిపడ నిధులు కేటాయించాలని పింఛన్‌దారులు డిమాండ్ చేస్తున్నారు.

**నేటి నుంచి రిలే నిరాహార దీక్షలు...**

రాష్ట్ర ప్రభుత్వ పెన్షనర్ల అసోసియేషన్ ఆధ్వర్యంలో పింఛన్‌దారుల సమస్యలు పరిష్కారం చేయాలని డిమాండ్ చేస్తూ ఖమ్మం కలెక్టరేట్ ఎదుట గల ధర్నాచౌక్‌లో రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు ఎస్‌జిపిఏటి జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు పరిశ పుల్లయ్య, రాయల రవికుమార్‌లు తెలిపారు. పింఛన్ బకాయిలను తక్షణమే చెల్లించాలని నగదు రహిత వైద్య సేవలను అందించాలని, డిఏ, పిఆర్‌సి తదితర సమస్యలను పరిష్కరించాలని ఈనెల 23 నుంచి 26 వరకు రిలే నిరాహార దీక్షలు చేపట్టనున్నట్లు తెలిపారు. సమస్యల పరిష్కారం కోసం దశల వారీ ఆందోళనలో భాగంగా రిలే నిరాహార దీక్షలు చేపట్టామని తర్వాత కార్యాచరణ ప్రకటిస్తామని పుల్లయ్య, రవికుమార్ లు తెలిపారు.

# మిర్చి రైతులకు ఎండు తెగుళ్ల సెగ..!

(మొదటిపేజీ తరువాయి)



తీవ్రంగా నష్టపోతున్నారు. గత సీజజన్లో అధిక వర్షాలతో దిగుబడి అంతగా రాలేదు. మిర్చికి ధరలేక రైతులు దివాలాతీశారు. ఈ ఏడాదైనా మిర్చికి అధిక ధర లభిస్తుందని భావించిన రైతులకు పంట చేతికి వచ్చే సమయానికి ఎండు తెగులు సోకడంతో ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పినపాక నియోజకవర్గంలో చిరుమల్ల తాటి గూడెం బట్టుపల్లి కలవాల నాగారం, బయ్యారం, జానంపేట, జగ్గారం, కరకగూడెం, మరెలగూడెం, వెంకటాపురం వంటి గ్రామాల్లో ఎక్కువగా మిర్చి పంటలను పండిస్తారు. కరకగూడెం, పినపాక మండలల్లో పండే మిర్చికి వరంగల్ గుంటూరు.మిర్చి మార్కెట్లో నుండి డిమాండ్ ఉంటుంది. గత ఏడాది మిర్చికి మార్కెట్లో మంచి ధర ఉన్నప్పటికీ సమయంలో ప్రభుత్వం రైతాంగాన్ని అతలాకుతలం చేసింది. దీనికి తోడు మార్కెట్లకు దీర్ఘకాలికంగా సెలవులు రావడంతో ధర హెచ్చు తగ్గులతో తీవ్ర ఇబ్బందులు పడ్డారు. గతంతో పోలిస్తే ప్రస్తుతం 10 నుండి 15 శాతం మిరప సాగు విస్తీర్ణం పెరిగింది. కానీ పంటకు ఎండు తెగులు రావడంతో రైతులు చేసేదేమి లేక పంటను పట్టిం దుకోవడమే మనేశారు. అయితే ఇప్పటి వరకు పెట్టిన పెట్టుబడి కూడా రాక పోవడంతో రైతులు తీవ్ర నష్టాలను చవిచూడాల్సిస్తుంది. దీంతో గతేడాది కంటే ఈ ఏడాది మిర్చి పంట దిగుబడి చాల వరకు తగ్గుతుందని చెప్పవచ్చిఎకరం ఎండు తెగులు వ్యాపించింది. నీవు ఐదెకరాల్లో మిరప పంటను సాగు చేస్తున్నాం. మిరపకు ఎండు తెగులు వ్యాపించి నీళ్లు కట్టే క్రమంలో ఎకరం వ్యాపించి పంట మొత్తం ఎండిపోయింది. దీంతో చేసేదేమి లేక పంటను వదిలి వేయాల్సి వచ్చింది. ఇప్పటి వరకు సుమారు 2 లక్షలు పెట్టుబడి పెట్టాం కానీ ఏం ప్రయోజనం లేకండాపోయింది. దీంతోచేసేదేమి లేక పంటను వదిలేయాల్సి వచ్చింది.

# శివారు భూములకు సాగునీరందిస్తాం

**-సీతారామ ప్రాజెక్టు కాలువ పనులకు భూమి పూజ**

**-ఎమ్మెల్యే రాగమయి దయానంద్**



ప్రజాపక్షం/ఖమ్మం : పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో సీతారామ లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టు డిస్ట్రిబ్యూటరీ ప్యాకేజీ 6 కు సంబందించిన కాలువ పనులకు సత్తుపల్లి శాసనసభ్యులు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ ఆదివారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీతారామ ప్రాజెక్టు కాలువ పనులు ప్రారంభించడం ఆనందదాయకమని అన్నారు. తుమ్మల నాగేశ్వరరావు కృషి, మంత్రి భట్టి విక్రమార్క,పొంగులేటి శ్రీ నివాసరెడ్డి సహకారంతో సీతారామ ప్రాజెక్టు పూర్తి చేసుకున్నామని ఆమె అన్నారు. రూ.327 కోట్లు వ్యయంతో 39 కిలోమీటర్లు కాలువ నిర్మాణం చేపట్టి 58,095 ఎకరాలు నీరు పుష్కలంగా అందుతుందని అన్నారు. ఈ కాలువ నిర్మాణానికి భూములు కోల్పోయిన రైతులకు నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందని తెలియజేశారు. కాలువలో భూమి కోల్పోగా మిగిలిన కొద్దీ భూమి కి సైతం నష్టపరిహారం అందిస్తామని, అధికారులు రైతుల సమస్యలు పరిశీలించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రామచంద్రపురం గ్రామ సర్పంచ్ రిజ్వాన కరిముల్లా, తహశీల్దార్ వీరభద్రనాయక్, అన్నపూర్ణ, నీటిపారుదల శాఖ అధికారులు ఎస్ఈ, ఈఈ, డిఈ, జెఈ, కేఎన్ఆర్ జిఎం జాషువా, పీఎం జనార్ధన్, పెనుబల్లి మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పంది వెంకటేశ్వరరావు, పెనుబల్లి మండలం కాంగ్రెస్ నాయకులు,చంద్రాపురం గ్రామ రైతులు,గ్రామస్తులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, మహిళలు పాల్గొన్నారు.

# సమాజాన్ని సంఘటితం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యం




ప్రజాపక్షం/ఖమ్మం : ఈ సమాజాన్ని సంఘటితం చేయడమే ఆర్ఎస్ఎస్ లక్ష్యమని తెలంగాణ ప్రాంత కార్యవాహ కాచం రమేష్ తెలిపారు. ఆదివారం ఖమ్మంలోని కోణార్క్ హోటల్‌లో నిర్వహించిన ఆర్ఎస్ఎస్ సమావేశంలో ఆయన మాట్లాడుతూ స్వయం సేవక్ సంఘ్ వందేళ్ల ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా దేశ వ్యాప్తంగా జరుపుకుంటుందన్నారు. ఆర్ఎస్ఎస్ లక్ష్యం ఈ దేశాన్ని సంఘటిత పర్చడం, సామాజిక పరివర్తన కోసం కృషి చేయడమేనన్నారు. కుటుంబ వ్యవస్థను గౌరవించడం, సామాజిక సామరస్యతను కాపాడటం ఆర్ఎస్ఎస్ లక్ష్యమన్నారు. ఏ దేశానికి లేని ఒక మహోన్నత చరిత్ర ఈ దేశానికి ఉందని ఆ చరిత్రను కొనసాగించడమే ఆర్ఎస్ఎస్ చేస్తున్న పని అని రమేష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కాటేపల్లి లక్ష్మి నారాయణ, లక్కినేని ప్రసాద్, డాక్టర్ కిషోర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# తప్పిపోయిన యువకుడు

**-పోలీసులకు ఫిర్యాదు**



ప్రజాపక్షం/ కొణిజర్ల : నారాయణపేట జిల్లాకు చెందిన ఓ యువకుడు గొర్రెల కాపరిగా వచ్చి ఈనెల 19న తప్పిపోయాడు. వివరాల్లోకి వెళితే... బోయపత్యప్ప (36) నారాయణఖేడ్ జిల్లా కోల్లంపల్లి మండల కేంద్రానికి చెందిన వాడు. గొర్రెలు కాసేందుకు 15 రోజుల క్రితం కొణిజర్ల మండలం అమ్మపాలెం గ్రామానికి వచ్చాడు. 19వ తేదీ ఉదయం స్నానం చేసి వస్తానంటూ వెళ్లి ఇక తిరిగి రాలేదు. చుట్టుపక్కల ఎక్కడ చూసినా కనిపించక పోవడంతో బంధువులు కొణిజర్ల పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేశాడు. బుద్ధిమాంధ్యం కలిగిన పత్యప్ప వెంటనే తమకు సమాచారం ఇవ్వాలని బంధువులు కోరుతున్నారు. ఆచూకీ తెలిసిన వారు 8142803667, 8639865719కు సమాచారం ఇవ్వాలని బంధువులు కోరారు.

# ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా గుగులోత్ వంశీ ఎన్నిక



ప్రజాపక్షం/ఖమ్మం : ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సమితి సభ్యుడిగా జూలూరుపాడు మండలం మచిన పేట గ్రామానికి చెందిన గుగులోత్ వంశీని ఎన్ను కున్నారు. అఖిలభారత విద్యార్థి సమాఖ్య (ఏఐఎస్ఎఫ్) రాష్ట్ర నాల్గవ మహాసభలు నిజాంబాద్ జిల్లా వేదికగా జరిగాయి. ఈ మహాసభల వేదికగా ఈ ఎన్నిక చోటు చేసుకుంది. నూతనంగా విద్యారంగంలో వస్తున్న మార్పులపై సమరశీల పోరాటాలకు సిద్ధం కావాలని ఈ మహాసభ పిలుపునిచ్చింది. ఈ సందర్భంగా రాష్ట్ర సమితి సభ్యుడిగా ఎన్నికైన వంశి మాట్లాడుతూ, ప్రభుత్వానికి విద్యారంగం పట్ల సరైన విధానం లేదని, ప్రభుత్వ విద్యారంగ బలోపేతం కోసం ప్రభుత్వం చర్యలు తీసుకోనేలా పెద్ద ఎత్తున పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యార్థుల్లో శాస్త్రీయ దృక్పథాన్ని నింపడం కోసం కృషి చేస్తామని, మతోన్మాద భావాజాలాన్ని విద్యాసంస్థల్లో అరికట్టేందుకు పోరాటాలు నిర్వహిస్తామని చెప్పారు. విద్యారంగంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిర్లక్ష్యం వల్ల విద్య సామాన్యులకు అందని ద్రాక్షాలా మిగిలిపోతుందని విద్య వ్యాపారంగా మారి ప్రభుత్వ విద్యారంగాన్ని మరింత బలహీనత చేస్తూ కార్పోరేట్ విద్యాసంస్థలకు దాసోహమ వుతున్నారన్నారు. భద్రాద్రి జిల్లా అంటేనే కమ్యూనిస్టులకు కంచుకోటని, సిపిఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు నేతృత్వంలో, జిల్లా కార్యదర్శి ఎస్ కే సాబీర్ పాషా సూచనలు, సలహాల మేరకు విద్యారంగ సమస్యల పరిష్కారానికి సమరశీల పోరాటాలు నిర్వహిస్తామన్నారు.

# బస్సు షెల్టర్ నిర్మాణానికి చర్యలు తీసుకోండి



ప్రజాపక్షం/మణుగూరుః మణుగూరు ప్రధాన రహదారి అంబేద్కర్ సెంటర్ దగ్గర చాలా కాలం బస్ షెల్టర్ లేక వానకు తడుస్తూ ఎండకు ఎండుతూ చలికి గజగజ వణుకుతూ ప్రయాణికుల ఇక్కట్లు అంతా అంతా కాదు. గతంలో నిర్మించిన బస్సు షెల్టర్ రోడ్డు విస్తరణలో తీసివేయడంతో అప్పటినుండి చెట్టు కిందనే బస్ షెల్టర్ గా భావిస్తూ ప్రయాణికుల రాకపోకలు జరుగుతున్నాయి. ఇటీవల స్థానిక మునిసిపల్ పోలీస్ శాఖ మోడల్ బస్ షెల్టర్ నిర్మాణానికి ముందుకు వచ్చిన చాలా కాలంగా కార్యరూపం దాల్చక పోతుంది. దయచేసి సంబంధిత శాఖ వారు కొత్త బస్సు షెల్టర్ నిర్మాణానికి యుద్ధ ప్రతిపాదికన చర్యలు తీసుకోవాలని ప్రయాణికులు కోరుతున్నారు.

# కనకబండి సీతమ్మ మరణం సిపిఐకి తీరని లోటు



**నివాళులర్పించిన బాగం, దండి, మౌలానా, కర్నాటి**



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** మండల పరిధిలోని భైరవునిపల్లి గ్రామానికి చెందిన సిపిఐ సీనియర్ నాయకులు జిల్లా కౌన్సిల్ సభ్యులు కనకబండి సీతారాములు సతీమణి కనకబండి సీతమ్మ (80) శనివారం మధ్యాహ్నం 2:30 గంటలకు అనారోగ్యంతో హైదరాబాద్ లోని ప్రవేట్ ఆసుపత్రిలో మృతి చెందారు. ఆదివారం తమ స్వగ్రామం భైరవునిపల్లి లో సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంత రావు, జిల్లా కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమీషన్ చైర్మన్ మహమ్మద్ మౌలానా, జిల్లా కార్యవర్గ సభ్యులు కర్నాటి భాను ప్రసాద్ పార్థివదేహాన్ని కి ఎర్రజెండా కప్పి పూల మాలలు వేసి నివాళులర్పించి వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. అనంతరం వారు మాట్లాడారు. సీతమ్మ లేని లోటు సిపిఐ కి తీరని లోటని అన్నారు. ఆమె అందరి తో కలివిడిగా ఆప్యాయంగా ఉండేది అని కొనియాడారు. పార్టీ కార్యక్రమాల్లో, పలు పంచాయతీ విషయాలలో పను సూచనలు చేసేదని తెలిపారు. ఆమె మరణం బాధాకరమని అన్నారు. నివాళులర్పించిన వారిలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు తాటి వెంకటేశ్వరరావు, సిపిఐ జిల్లా నాయకులు గుండపనేని హరినాథ్, గుండపనేని చలపతి రావు, సిపిఐ మండల కార్యదర్శి మారిశెట్టి వేంకటేశ్వరరావు, మండల సహాయ కార్యదర్శి మల్లెబోయిన ఉపేందర్, సిపిఐ మండల కార్యవర్గ సభ్యులు కర్నాటి నళిని రాణి, బాగం నరసింహారావు, పాల్తియ శ్రీనివాసరావు, పాలపాటి అశోక్, సిపిఐ గ్రామ శాఖ కార్యదర్శి బాలిన కృష్ణంరాజు, ఆలేటి ఉమామహేష్ సహాయ కార్యదర్శిలు పార్టీ శ్రేణులు ఉన్నారు. అదే విధంగా సీతమ్మ కు వివిధ పార్టీల నాయకులు నివాళులర్పించిన వారిలో. మార్కెట్ కమిటీ చైర్మన్ వెన్నుపుసల సీతారాములు,గొర్రెల మేకల పెంపకదారుల సంఘం జిల్లా అధ్యక్షుడు మేకల మాల్లిబాబు, కూరాకుల నాగభూషణం, శాఖమూరి రమేష్, కొడాలి గోవిందరావు, నల్లని మల్లికార్జునరావు, వల్లాల రాధాకృష్ణ, కె.వి.రెడ్డి, గుడవర్తి నాగేశ్వరరావు, యడ్ల తిరుపతిరావు, పాగర్తి సుధాకర్, మల్లెబోయిన గోవిందరావు, పగిడికత్తుల రామదాసు, సి.వై. పుల్లయ్య ఉన్నారు.

# నార్కెట్‌పల్లిలో చంపి.. పాలేరులో పడేశారు...



- బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును ఛేదించిన కూసుమంచి పోలీసులు
- ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో వివరాలు వెల్లడించిన ఏసీపీ తిరుపతిరెడ్డి





**ప్రజాపక్షం/ఖమ్మంరూరల్ :** ఈనెల 15వ తేదీన కలకలం రేపిన రచయిత, యూట్యూబర్ బొగ్గుల శ్రీనివాస్ హత్య కేసును కూసుమంచి పోలీసులు ఛేదించారు. ఇందుకు సంబంధించిన వివరాలను ఖమ్మంరూరల్ పోలీస్ స్టేషన్‌లో ఏసీపీ తిరుపతిరెడ్డి వివరాలను వెల్లడించారు. ఆర్థిక లావాదేవీల వివాదమే శ్రీనివాస్ దారుణహత్యకు దారి తీసినట్లు పేర్కొన్నారు. శ్రీనివాస్, వేణుమాధవ్‌రెడ్డి ఇద్దరు జూబ్లీ కాలేజీలో చదువుకున్నారు. కళాశాల పూర్వ విద్యార్థుల సమ్మేళనానికి హాజరైన సందర్భంలో ఒకరికొకరు పరిచయం అయ్యారు. బొగ్గుల శ్రీనివాస్‌కు బొగ్గుల బిబిక్యూ పేరుతో జీఎస్‌టీ లైసెన్స్ ఉంది. వేణుమాధవరెడ్డి మేక ప్రాజెక్ట్స్ పేరుతో ఓ కంపెని స్థాపించి సబ్ కాంట్రాక్టర్‌గా పని చేస్తున్నాడు. ఇందుకు రూ.కోటి పైనే జీఎస్టీ జరిమానా చెల్లించాల్సిన కారణంగా ఇరువురి మధ్య తీవ్ర విభేదాలు తలెత్తాయి. ఈ నేపథ్యంలో వేణుమాధవ్ రెడ్డి శ్రీనివాస్‌ను హత్య చేయాలని నిశ్చయించుకున్నాడు. ఈ మేరకు అశ్వారావుపేటకు చెందిన పోకల కోటేశ్వరరావు, షేక్ అబ్దుల్ హఫీజ్, మహ్మద్ అజ్మత్‌అలీఖాన్‌తో కలిసి హత్యకు కుట్ర పన్నాడు. ఇందుకు గాను ముఠాకు రూ.5లక్షలు మొత్తాన్ని వేణుమాధవ్‌రెడ్డి సుపారీగా చెల్లించాడు. ముందస్తు ప్రణాళిక ప్రకారం శ్రీనివాస్‌కు జీఎస్‌టీ డబ్బులు చెల్లిస్తానని, ముఠాతో నమ్మించి ఈ నెల 13న విజయవాడకు నిందితులు అతని కారులోనే తీసుకొని వెళ్లారు. ఆ మరుసటి రోజు (14వ తేదీన) తెల్లవారుజామున నకిరేకల్, జనగామ వైపునకు వెళ్లే దారిలోని నార్కట్‌పల్లి సమీపంలో కత్తులు, ఐరన్ రాడ్లతో శ్రీనివాస్ తలపై కొట్టి, పొడిచి దారుణంగా హత్య చేశారు. అటు తర్వాత రోడ్డు ప్రమాదంగా చిత్రీకరించేందుకు పథకరచన చేశారు. మృతదేహాన్ని కారులో తీసుకొని పాలేరు రిజర్వాయర్‌లోకి పడేసి, కారు అదుపుతప్పి ప్రమాద ఘటనగా నమ్మించేయత్నం చేశారు. ఈ నేపథ్యంలో ఛాలెంజ్‌గా తీసుకున్న పోలీసులు నాలుగు టీంలుగా దర్యాప్తును విజయవంతంగా పూర్తి చేశారు. పైన పేర్కొన్న నిందితులను అదుపులోకి తీసుకొని, రిమాండ్‌కు తరలించినట్లు తెలిపారు.

**పోలీసులకు రివార్డు...**

కేసును విజయవంతంగా దర్యాప్తు చేసిన పోలీసులకు ఏసీపీ రివార్డును అందించారు. కూసుమంచి సీఐ సంజీవ్,కూసుమంచి, నేలకొండపల్లి, తిరుమలాయపాలెం ఎస్‌ఐలు నాగరాజు, సంతోష్, జగదీష్, ప్రొబేషనరీ ఎస్‌ఐ దివ్యను అభినందించారు. అలాగే ఈ కేసులో సహకరించిన కానిస్టేబుల్లు శ్రీకాంత్, సతీస్, వినయ్, ఉదయ్, పూర్ణచందర్‌రావు, శ్రీశైలం, శ్రీలత, సయ్యద్, శోభన్, సీతారాములు, హోంగార్డు రాంబాబులను ప్రశంసించారు.

# జూపల్లి రామచంద్రరావు కంటి, గుండె హాస్పిటల్ ప్రారంభం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:** పట్టణంలోని జూపల్లి హాస్పిటల్ రోడ్డులో నూతనంగా ఏర్పాటైన జూపల్లి రామచంద్రరావు కంటి, గుండె హాస్పిటల్ ప్రారంభోత్సవ కార్యక్రమం ఆదివారం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ హాజరై ఆసుపత్రిని అధికారికంగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పట్టణంతో పాటు పరిసర గ్రామాల ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందుబాటులోకి రావడం హర్షణీయమని పేర్కొన్నారు. ముఖ్యంగా కంటి, గుండె సంబంధిత ప్రత్యేక చికిత్సలు అందించడం ద్వారా పేద, మధ్యతరగతి ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు.కార్యక్రమంలో సత్తుపల్లి మున్సిపల్ వైస్ చైర్మన్ బొంతు సుమలత, కౌన్సిలర్ దూదిపాళ్ళ రాంబాబు, సత్తుపల్లి పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గాదె చెన్నారావు, పలువురు కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, ప్రముఖ వైద్యులు పాల్గొని శుభాకాంక్షలు తెలిపారు.ఈ ఆసుపత్రి ఆధునిక వైద్య సదుపాయాలతో ప్రజలకు సేవలందించనున్నట్లు నిర్వాహకులు వెల్లడించారు.



# మార్చి 31లోగా దరఖాస్తు చేసుకోవాలి

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్:** మార్చి 31 లోగా కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డుకు చేనేత కళాకారులు దరఖాస్తు చేసుకోవాలని చేనేత, జౌళి శాఖ సహాయ సంచాలకులు ఎం. విజయలక్ష్మి ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. జాతీయ చేనేత దినోత్సవం సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం చేనేత కళాకారులకు కొండా లక్ష్మణ్ బాపూజీ రాష్ట్ర అవార్డునకు ఔత్సాహికుల నుండి దరఖాస్తులు కోరుతుందని ఈ అవార్డులు చేనేత కళాకారులు, చేనేత డిజైనర్లకు వారి వృత్తిలో నైపుణ్యత, ప్రత్యేకతల ఆధారంగా ఇవ్వడం జరుగుతుందన్నారు. అవార్డు గ్రహీతలకు రూ. 25వేల నగదు బహుమతి, చేనేత శాలువ, మెమొంటో, మెరిట్ సర్టిఫికెట్‌తో సత్కరించనున్నట్లు తెలిపారు. 2025 డిసెంబర్ 31 నాటికి చేనేత కళాకారులకు 30 ఏళ్ల వయస్సు పైబడి చేనేత రంగంలో 10 ఏళ్లకు తగ్గకుండా అనుభవం, చేనేత డిజైనర్లు 25 ఏళ్ల పైబడి వయస్సు, చేనేత డిజైన్స్ రంగంలో ఐదేండ్లకు తగ్గకుండా అనుభవం కలిగి ఉండాలన్నారు. అర్హతలు కలిగిన ఔత్సాహికులు నిర్ణీత దరఖాస్తు ఫారం నింపి 2026 మార్చి 31 లోగా సహాయ సంచాలకులు, చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలయంలో సమర్పించాలన్నారు. తదుపరి వచ్చే దరఖాస్తులు స్వీకరించబడవని, 2026 మే 15 లోపు దరఖాస్తుదారుడి ఉత్పత్తిని తనిఖీ చేయడం జరుగుతుందన్నారు. దరఖాస్తు ఫారం, వివరాల కోసం సహాయ సంచాలకులు చేనేత, జౌళి శాఖ హన్మకొండ కార్యాలయంలో సంప్రదించాలని చేనేత జౌళి శాఖ సహాయ సంచాలకులు విజయలక్ష్మి తెలిపారు.

# ఘనంగా మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతి



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** స్వాతంత్ర్య సమరయోధుడు, భారత దేశ మొదటి విద్యాశాఖ మంత్రి మౌలానా అబుల్ కలాం ఆజాద్ వర్ధంతిని కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవన్‌లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. మౌలానా అబుల్ కలాం ఆజాద్ 68వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్ర పటానికి కాంగ్రెస్ జిల్లా మాజీ అధ్యక్షులు పువ్వాళ్ల దుర్గాప్రసాద్, మాజీ ఎంఎల్‌ఎ కొండబాల కోటేశ్వర రావు తదితరులు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా స్వాతంత్ర్య పోరాటంలో, తొలి విద్యాశాఖ మంత్రిగా దేశానికి అందించిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో అనుబంధ సంఘాల అధ్యక్షులు సయ్యద్ గౌస్, ముజాహీద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, విప్లవ్‌కుమార్, ఎం. గంగరాజు, సూర్యనారాయణ, రామకృష్ణ, జహీర్, గోపాల్, అనిల్‌కుమార్, ప్రవీణ్, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలర్ ఫణితి సైదులుకు సన్మానం



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ 7వ వార్డు మత్స్యకారుడైన ఫణితి వీరస్వామి కుమారుడు పట్టణ కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతనంగా గెలిచిన 7వ వార్డు కౌన్సిలర్ ఫణితి సైదులుని వైరా ప్రాజెక్ట్ మత్స్య కార్మికులకు అండగా నిలిచే 7వ వార్డు కౌన్సిలర్ ఫణితి సైదులు విజయం వార్డు ప్రజల అభివృద్ధికి మలుపు అని అన్నారు. కౌన్సిలర్ ఫణితి సైదులు మాట్లాడుతూ మీకు ఏ సమస్యలు ఉన్యన ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రాజకీయాలకతీతంగా మీ సమస్యల పరిష్కారం కోసం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో మత్స్యకారులు ఖాదర్, పర్సా రవి, అక్బర్, నాగుల్‌మీరా, గౌసుద్దీన్, ఇమామ్, షావుద్దీన్, సైజ్ జాని, తలారి సతీష్, ఖాదర్, అరవింద్, ఉప్పు రామకృష్ణ, ఉపేంద్ర, గండగలపాడు మీరా, రఫి, హసేన్, సైదులు ఫణితి నాగార్జున,మేకల సురేష్, రాజా, వలి, భాష, ఫిఫ్ మార్కెట్ పాషా, యూసుఫ్, అనీఫ్, దేవల్ల కృష్ణ తదితర మత్స్య కార్మికులు, నాయకులు పాల్గొన్నారు.

# కాల్వకు ఇరుపక్కల మొక్కలు నాటాలి



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాలిటీ పరిధిలోని 9వ వార్డు ఇందిరమ్మ కాలనీలో ఆదివారం వైరా మున్సిపాలిటీ వైస్‌చైర్మన్ కట్ల సంతోష్, మున్సిపాల్ శానిటేషన్ అధికారి వీరన్నతో కలిసి పర్యటించారు. ఈ సందర్భంగా ఇందిరమ్మ కాలనీ ప్రక్కన ఉన్న రిజర్వాయర్ కాల్వకు ఇరుప్రక్కల చెత్త ఎక్కడబడితే అక్కడ కుప్పల్లా కనిపించడంతో వెంటనే మున్సిపాల్ సిబ్బందితో కాల్వ రెండు ప్రక్కల ఉన్న వ్యర్థాలను తొలగించాలని ఆదేశించిన వైస్ చైర్మన్ కట్ల సంతోష్, అదేవిధంగా కాల్వకు రెండు పక్కల మొక్కలు వేసి వాటిని పెంచాలి, చెట్లు పాడైపోకుండా ఉండేవిధంగా ట్రీగాడ్ ఏర్పాటు చేయాలని అన్నారు. ఇందిరమ్మ కాలనీలో పలు సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించినట్లు ఆయన స్థానికులకు చెప్పారు. త్వరలోనే ఇందిరమ్మ కాలనీ అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక ఏర్పాటు చేయనున్నట్లు వైస్ చైర్మన్ కట్ల సంతోష్ తెలిపారు. ఈ కార్యక్రమంలో చెరుకూరి కిరణ్, ముదిగుండ్ల మహేష్, మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, కొక్కిరేణి లింగయ్య, డాక్టర్ రాయ్ తదితరులు పాల్గొన్నారు.

# సిఐని కలిసిన కట్ల సంతోష్



**ప్రజాపక్షం/వైరా:** వైరా మున్సిపాల్ వైస్ చైర్మన్ కట్ల సంతోష్ ఆదివారం వైరా సిఐ వెంకటప్రసాద్ మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శాలువా కప్పారు. ఈ సందర్భంగా సిఐ వెంకటప్రసాద్, వైస్ చైర్మన్ కట్ల సంతోష్‌కు శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ మల్లు రామకృష్ణ, ముదిగొండ మహేష్, కొక్కిరేణి లింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణా తరగతుల్లో పాల్గొన్న కాంగ్రెస్ అధ్యక్షులు



**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** ఆలిండియా కాంగ్రెస్ కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న శిక్షణ తరగతుల్లో కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. సంఘటన్ శ్రీజన్ అభియాన్‌లో భాగంగా తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు శిక్షణ తరగతులు వికారాబాద్ సమీపంలోని అనంతగిరిలో జరుగుతున్నాయి. రెండవ రోజు ఆదివారం శిక్షణా కార్యక్రమంలో తెలంగాణ పిసిసి అధ్యక్షులు బొమ్మ మహేష్‌కుమార్ గౌడ్ తో కలిసి కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు నూతి సత్యనారాయణ గౌడ్ పాల్గొన్నారు. శిక్షణలో భాగంగా నూతి సత్యనారాయణ గౌడ్ నూలు ఒడికారు. ఈ శిక్షణా కార్యక్రమంలో కాంగ్రెస్ నగర అధ్యక్షులు నాగండ్ల దీపక్ చౌదరి పాల్గొన్నారు.

## సీతారాములు,ఆంజనేయస్వామి విగ్రహ ప్రతిష్ఠ





**ప్రజా పక్షం/ఏన్కూరుః** మండలంలోని బురదరాఘవాపురం గ్రామంలో శ్రీ సీతారాములు, ఆంజనేయస్వామి విగ్రహాల ప్రతిష్ఠా వైభవంగా జరిగాయి. ఆదివారం నాడు విగ్రహ ప్రతిష్ఠలో భాగంగా కోదండ రామస్వామి వారి పరివార దేవతలు సీత, లక్ష్మణ, హనుమంత, ద్వారపాలక, శిఖర, కీర్తి ధ్వజ, అభయ ఆంజనేయ ఔష్టద్వాజ, కీర్తి ధ్వజ, శిఖర, గణపతి విగ్రహ ప్రతిష్టలు జరిగాయి. గ్రామస్తుల భక్తిభావంతో నిర్వహించిన ఈ కార్యక్రమం గ్రామ వాసులకు ఆనందాన్నిచ్చింది. ఈ కార్యక్రమంలో బ్రహ్మశ్రీ ద్రోణా హనుమ ద్రామ శాస్త్రి బ్రహ్మోత్సవంలో కోదండ వారి మిత్రబృందం గ్రామ పురోహితులు శ్రీ వెలమంచి మురళి,ఆధ్వర్యంలో శాస్త్రోక్త పూజలు, హోమాలు నిర్వహించారు. అర్చకులు మంత్రోచ్చారణల మధ్య విగ్రహాలకు ప్రతిష్ఠ చేశారు. గ్రామస్తులు వేల సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## జార్ఖండ్ తరహాలో ఉద్యమకారులకు పెన్షన్ ఇవ్వాలి



**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** తెలంగాణ ఉద్యమకారులకు జార్ఖండ్ తరహాలో పెన్షన్ రూ. 25 వేలను చెల్లించాలని ఉద్యమకారుల జేఏసీ జిల్లా అధ్యక్షుడు మాదాసు శ్రీనివాసరావు డిమాండ్ చేశారు. మండ లంలోని కొత్త కొత్తూరు లో ఆదివారం ఉద్యమకారుల జేఏసీ సమావేశం ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర సాధన కోసం అనేక ఉద్యమాలు చేపట్టిన వారిని గుర్తించాలని కోరారు. ఉద్యమకారుల సంక్షేమం కోసం ప్రత్యేక కార్పోరేషన్ ను ఏర్పాటు చేయాలని కోరారు. ఉద్యమంలో పాల్గొన్న వారికి తామర పత్రం ను అందించాలని కోరారు. ఎన్నికల సమయంలో ఇస్తానన్న హామీలను అమలు చేయకపోతే ప్రత్యక్ష ఆందోళన చేస్తామని హెచ్చరించారు. 250 గజాల సలం. ఇంటినిర్మాణం, ఉచిత రైలు, బస్సు, ఆరోగ్య భీమా, హెల్త్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమకారుల ను గుర్తించి ప్రభుత్వం చిత్తశుద్ధి ని నిరూపించుకోవాలని సూచించారు. తెలంగాణ ప్రభుత్వంకు ఉద్యమకారులు రుణపడి ఉంటారని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జేఏసీ నాయకులు కాకామాను మల్లిఖార్జునరావు, వడ్డె జగన్, మేకల వెంకటేశ్వర్లు, మందడి వెంకటేశ్వర్లు, తీగ రాములు, జీ.ఆంజనేయులు, కట్టెకోల వెంకటేశ్వర్లు, మానుకొండ శ్రీనివాసరావు, బోయిన రామనాథం తదితరులు పాల్గొన్నారు.

## ఉత్తమ కవిగా వీరబాబుకు ఘన సన్మానం




**ప్రజాపక్షం/నేలకొండపల్లి :** ఖమ్మం జిల్లా, నేలకొండపల్లి మండలం లోని అనాసాగారం గ్రామానికి చెందిన ప్రజా కవి, మాజీ సర్పంచ్ చిలకబత్తిని వీరబాబు ఘన సన్మానం పొందారు. ప్రపంచ తెలుగు కవుల దినోత్సవం సందర్భంగా విజయవాడలో నిర్వహించిన సదస్సులో తన ప్రతిభ ను కనపరిచారు. దీంతో ఉత్తమ కవిగా నిర్వహాకులు ఘనంగా సన్మానించి అవార్డును అందించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడు, ఏపీ తెలుగు సాహిత్య అకాడమీ, సాంస్కృతిక చైర్మన్ ఆర్.డీ. విల్సన్, బాలా సాహిత్య వేత్త ఉమామహేశ్వరావు ల సమక్షంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా సన్మాన గ్రహిత వీరబాబు మాట్లాడారు. తనకు ఎన్నో అవార్డులు, సన్మానాలు జరిగినప్పటికీ, వెంకయ్య నాయుడు తన సాహిత్యం ను మెచ్చుకుని, భుజం తట్టి అభినందించటం చాలా సంతోషంగా ఉందన్నారు.

# సత్తుపల్లి మీడియా టీం ఘనవిజయం

**90 రన్స్ లక్ష్యాన్ని 13 ఓవర్లలో చేదించిన మీడియా టీం**





**ప్రజాపక్షం/సత్తుపల్లిః** సత్తుపల్లిలోని జేవీఆర్ డిగ్రీ కళాశాల క్రీడా మైదానంలో ఆదివారం టీ 20 క్రికెట్ మ్యాచ్ సీనియర్ జర్నలిస్టు బివి రామారావు(టివి 9) నేతృత్వంలో సత్తుపల్లి మీడియా వర్సస్ గంగారం బెటాలియన్ పోలీస్ టీం మధ్య స్నేహపూర్వక మ్యాచ్ జరిగింది. ఈ మ్యాచ్ లో సత్తుపల్లి మీడియా టీం 8 వికెట్ల తేడాతో ఘన విజయం సాధించింది. ఈ మ్యాచ్ లో టాస్ గెలిచిన బెటాలియన్ టీం ముందుగా బ్యాటింగ్ కు దిగి 15 ఓవర్లకు 9 వికెట్ల నష్టానికి 90 పరుగులు చేసింది. బౌలింగ్ లో బేతి ఆనంద్ (బిఆర్కే), చీపు గంగాదర్ (టివి5), నిమ్మగడ్డ శ్రీకాంత్ (ప్రజాపక్షం) 2 వికెట్లు, లింగగిరి రామకృష్ట (టి న్యూస్) 2 వికెట్లు, రాంబాబు (సివిఆర్ న్యూస్) 2 వికెట్లు, దార్ల సురేష్ (బిగ్ టీవి) 3 వికెట్లు సాదించారు. అనంతరం 90 పరుగుల లక్ష్య చేధనకు దిగిన మీడియా టీం ఓపెనర్లు శ్రీకాంత్, బర్రె రామకృష్ణలు త్వరగా పెవిలియన్ కు చేరినా లింగగిరి రామకృష్ణతో కలిసి టీం కెప్టెన్ చీపు గంగాదర్ ఒక్కో పరుగు చేరుస్తూ మధ్యలో ఫోర్లు, సిక్సర్లతో స్కోర్ బోర్డును పరుగులు పెట్టించారు. లక్ష్య చేధనకు 7 పరుగుల దూరంలో కెప్టెన్ గంగాదర్ అవుట్ కాగా 5వ నంబర్ బ్యాటర్ దార్ల సురేష్ మిగిలిన పని పూర్తి చేసి 13ఓవర్లలో 90 పరుగులు చేదించి మీడియా టింకు విజయానందించారు. బ్యాటింగ్, బౌలింగ్ లో అద్భుతంగా రాణించిన లింగగిరి రామకృష్ణ ఆల్ రౌండర్ పాత్ర పోషించాడు. ఫిల్డింగ్ లో గురవయ్య(10టివి), రాంబాబు(సివిఆర్), మారోజు అశోక్ (మహా న్యూస్),బర్ల రామారావు(టివి9), కలవకొలను సతీష్(జర్నలిస్ట్ టివి), రామారావు(ప్రైమ్9న్యూస్) లు రాణించారు, కీపింగ్ లో బర్రె రామకృష్ణ (రాజ్ న్యూస్) అద్భుతమైన క్యాచ్‌లు, స్టంపింగ్ తో ప్రత్యర్థి బ్యాటర్లను కట్టడి చేశాడు. విజయం సాధించిన మీడియా టీంను విజయవాడ నుంచి వచ్చిన అంతర రాష్ట్ర క్రికెట్ క్రీడాకారులు అభినందించారు. అనంతరం సత్తుపల్లి సీనియర్ జర్నలిస్టు షేక్ ఖాదర్ బాబా (ఆంధ్రప్రభ) చేతుల మీదుగా రన్నర్స్ టీమ్ బెటాలియన్ పోలీస్ క్రీడాకారులకు ట్రోఫీ ని అందించారు. సత్తుపల్లి మీడియా టీమ్ కు విన్నర్స్ ట్రోఫీ ను బహూకరించి ప్రత్యేక అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా సత్తుపల్లి మీడియా తరుపున బీవీ రామారావు మాట్లాడుతూ సత్తుపల్లి మీడియా క్రీడాకారులను ప్రోత్సహిస్తూ సహకరించిన దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. నిత్యం వార్తల సేకరణలో బిజీగా గడుపుతూ, ఉద్యోగ రీత్యా పోలీసులు కూడా మానసిక ఒత్తిడికి గురికాకుండా క్రికెట్ ఆటతో ఆట విడుపుగా సరదాగా మానసిక ఉల్లాసం కోసం క్రీడలు చాలా దోహదపడతాయని, అందుకోసం క్రీడల్లో పాల్గొనేందుకు ఉత్సాహవంతంగా ముందుకు రావాలని సూచించారు.

## స్కౌట్స్ అండ్ గైడ్స్ సామాజిక సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం




**ప్రజాపక్షం/మణుగూరుః** స్కౌట్స్ అండ్ గైడ్స్ సామాజిక సేవలు ఎంతో స్ఫూర్తిదాయకం అని ఎస్వో టూ జిఎం బి. శ్రీనివాస చారి అన్నారు. మణుగూరు ఏరియా పీవీ కాలనీ సింగరేణి పాఠశాలలో ఆదివారం భారత్ స్కౌట్స్ అండ్ గైడ్స్ సింగరేణి జిల్లా అసోసియేషన్ ఆధ్వర్యంలో "వరల్డ్ థింకింగ్ డే" కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన వరల్డ్ స్కౌట్స్ అండ్ గైడ్స్ వ్యవస్థాపకుడు రాబర్ట్ బాడెన్‌పావెల్ చిత్రపటానికి పూలమాలలు అర్పించి నివాళులు ఘటించారు. అనంతరం స్కౌట్స్ అండ్ గైడ్స్ పతకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎస్. రమేష్, డిజిఎం (పర్సనల్) పాల్గొని విద్యార్థులకు మార్గనిర్దేశనం చేశారు. ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వై రాంగోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి, గైడ్స్ టీచర్ బి.సరిత విద్యార్థులతో కలిసి సర్వమత ప్రార్థన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి మాట్లాడుతూ, యువతలో స్నేహభావం, సేవా దృక్పథం, క్రమశిక్షణ మరియు నాయకత్వ లక్షణాలు పెంపొందించేందుకు స్కౌట్స్ అండ్ గైడ్స్ సంస్థ చేస్తున్న సేవలను అభినందించారు. ఇదే ఏడాది వరల్డ్ థింకింగ్ డే 1926లో ప్రారంభమైనప్పటి నుంచి 100వ సంవత్సరంగా నమోదు కావడం ప్రత్యేక ఘనతనిస్తుంది అన్నారు. గత ఒక శతాబ్ద కాలంలో స్కౌటింగ్‌గైడింగ్ ఉద్యమం ప్రపంచ వ్యాప్తంగా బాలవిద్య, నాయకత్వం, సేవాభావం పెంపొందించడంలో ముఖ్య పాత్ర పోషించిందని ఆయన తెలిపారు. అలాగే ప్రపంచవ్యాప్తంగా స్కౌట్స్ అండ్ గైడ్స్ మధ్య స్నేహ బంధం, పరస్పర గౌరవం, సహకారం, ఐక్యతను పెంపొందించడం ద్వారా శాంతి, సామరస్యానికి దోహదం చేయాలని తెలిపారు. తల్లిదండ్రులు తమ పిల్లలను స్కౌట్స్ అండ్ గైడ్స్‌లో చేరేందుకు ప్రోత్సహించాలని కోరారు. ఈ సందర్భంగా సింగరేణి పాఠశాల విద్యార్థులు ప్రదర్శించిన నృత్య గీతాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమం చివరిలో నిర్వహించిన శాంతి యాత్ర ర్యాలీని ముఖ్య అతిథి జెండా ఊపి ప్రారంభించారు. పాఠశాల నుండి కాలనీ వరకు నిర్వహించిన ఈ ర్యాలీలో గౌరవ అతిథులు, ఉపాధ్యాయులు, స్కౌట్స్ అండ్ గైడ్స్ శిక్షకులు మరియు పెద్ద సంఖ్యలో విద్యార్థులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి బ్రాంచ్ సెక్రటరీ వై. రాంగోపాల్, పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఆర్. కల్యాణి, స్కౌట్స్ అండ్ గైడ్స్ కెప్టెన్ బి. సరిత, విద్యార్థులు పాల్గొన్నారు.

## వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృతస్థాయి సమావేశం




**ప్రజాపక్షం/కామేపల్లి:** అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఉమ్మడి ఖమ్మం జిల్లా విస్తృత స్థాయి సమావేశంలో కామేపల్లి మండలంలోని మద్రిగూడెం గ్రామంలో ఉమ్మడి ఖమ్మం జిల్లా అధ్యక్షులు రాయల రమణ అధ్యక్షతన నిర్వహించారు. ఈసమావేశంలో జాతీయ ప్రధాన కార్యదర్శి గుంజి శ్రీనివాస్‌రావు, రాష్ట్ర అధ్యక్షులు మంజుల రమేష్, గౌరవ రాష్ట్ర అధ్యక్షులు జీవీ నారాయణ, జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి రేణుక, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గుంజి నరసింహ, రాష్ట్ర కార్మిక విభాగ అధ్యక్షులు సాతల గోపాల్, ప్రధాన కార్యదర్శి రాష్ట్ర కార్మిక విభాగం విడిగొట్టి నగేష్, గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షులు రేపన్ గిరిబాబు, యాద్రాద్రి జిల్లా అధ్యక్షులు గుర్రం కుమారస్వామిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా రాష్ట్ర అధ్యక్షులు మాట్లాడుతూ ఉమ్మడి ఖమ్మం జిల్లా నుండి వడ్డెర ప్రజల చైతన్య యాత్ర మొదలు పెడతానని, ఖమ్మం జిల్లాలో ఒక కమ్యూనిటీ హాలు మన వడ్డెర ప్రజలకు చేస్తానని తెలిపారు. ఈ రాష్ట్రంలో ఉన్న వడ్డెర్లందరూ ఒకే తాటిపై నిలబడి పెద్ద ఎత్తున ఉద్యమించి మన హక్కులను సాధించుకోవాలని, అడుక్కోవడం కాదు లాక్కోవడం జరగాలని అందుకు రాష్ట్రంలోని వడ్డెర ప్రజానీకం అఖిల భారత వడ్డెర సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఏకం కావాలని ఈ చైతన్య యాత్ర ద్వారా ఈ రాష్ట్రంలోని 33 జిల్లాల నుండి ఈ రాష్ట్రం సమావేశం నిర్వహిస్తూ చైతన్యం చేసుకుంటూ వడ్డెరలను రానున్న అతి తక్కువ సమయంలో 50వేల వడ్డెర ప్రజానీకాని సమీకరించి రాష్ట్ర ముఖ్యమంత్రిని పిలిచి సభ నిర్వహిస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి మండల అధ్యక్షులు రాయల వీరన్న, మండల ఉపాధ్యక్షులు చెల్లా వీరన్న, యూత్ అధ్యక్షులు బండి ఎల్లయ్య, ప్రధాన కార్యదర్శి దేవల నాగేశ్వరరావు, బత్తుల శ్రీనివాసరావు, భక్తుల రాంబాబు, దేవుళ్ళ సతీష్, చింతకాని మండల అధ్యక్షులు తాతారావు, విఎం బంజర అధ్యక్షులు గుంజ మారీష్, ఏన్కూర్ మండల అధ్యక్షులు దేవల ఎల్లయ్య, కొణిజర్ల మండల అధ్యక్షులు రాయల రామకృష్ణ, శివరాత్రి మల్లయ్య, చల్ల వెంకన్న, బండి నాగేశ్వరరావు, దేరంగుల తిరపయ్య, రాఘవయ్య, తదితరులు పాల్గొన్నారు.

# మధిర మున్సిపల్ అభివృద్ధికి కృషి చేస్తా

**- మధిర మున్సిపల్ వైస్ చైర్మన్ కోన ధనికుమార్**





**ప్రజాపక్షం/మధిర :** గత మున్సిపల్ ఎన్నికల్లో మున్సిపాలిటీ ప్రజలు తనపై నమ్మకంతో ఆశీర్వదించి కౌన్సిలర్‌గా గెలిపించారని, వారి నమ్మకాన్ని వమ్ము చేయకుండా మధిర మున్సిపాలిటీ అభివృద్ధికి వైస్‌చైర్మన్‌గా తనవంతు బాధ్యతగా కృషి చేస్తానని కోన ధనికుమార్ అన్నారు. ఆదివారం శ్రీ వాసవి ఆర్యవైశ్య కళ్యాణ మండపం నందు మధిర మండల పట్టణం ఆర్యవైశ్య సంఘం, వాసవి క్లబ్, వనిత వాసవి క్లబ్ ఆధ్వర్యంలో మున్సిపల్ వైస్‌చైర్మన్ కోన ధనికుమార్ దంపతులకు ఘన సత్కారం నిర్వహించారు. ఈసందర్భంగా కోన ధనికుమార్ మాట్లాడుతూ తనపై నమ్మకం ఉంచి గెలిపించిన ప్రతిఒక్కరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. ప్రజలు ఆశలు, ఆకాంక్షలకు అనుగుణంగా పనిచేస్తానని హామీ ఇచ్చారు. మధిర మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధే తన లక్ష్యమని, మౌలిక వసతుల మెరుగుదలతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి కట్టుబడి ఉంటానని స్పష్టం చేశారు. డిప్యూటీ సిఎం మల్లు భట్టివిక్రమార్క సహకారంతో మధిర మున్సిపాలిటీ అభివృద్ధిని పరుగులు పెట్టిస్తామని, మధిర పట్టణాభివృద్ధికి ప్రజలు సహకరించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మధిర మండల, పట్టణ ఆర్యవైశ్యులు, ఆయా సంఘాల నాయకులుతదితరులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటీని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచుదాం

**-మీ సమస్యల పరిష్కారానికి కృషి చేస్తా**
**-చైర్మన్ రెహానా కమల్ పాషా**



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** సత్తుపల్లి మున్సిపాలిటీ చైర్‌పర్సన్ రెహన కమల్ పాషా శనివారం ఉదయం 5 గంటలకు మున్సిపాలిటీ పారిశుద్ధ్య కార్మికులను కలుసుకున్నారు. ఈ సందర్భంగా కార్మికుల సమస్యలను అడిగి తెలుసుకుని, మున్సిపాలిటీని క్లీన్ అండ్ గ్రీన్‌గా ఉంచేందుకు అందరూ కలిసి కృషి చేయాలని సూచించారు. కార్మికులు ఎదుర్కొంటున్న ఏవైనా ఇబ్బందులు తన దృష్టికి తీసుకువస్తే వాటిని ఎమ్మెల్యే మట్టా రాగమయి దయానంద్ దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు ప్రయత్నిస్తానని హామీ ఇచ్చారు. పారిశుద్ధ్య కార్మికుల సేవలను ప్రశంసిస్తూ, వారి ఆరోగ్యం, సంక్షేమం మున్సిపాలిటీ అభివృద్ధికి కీలకమని పేర్కొన్నారు. అనంతరం కార్మికులకు రాగి జావ, జొన్న జావలను అందించి అల్పాహార ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపాలిటీ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. కార్మికులు చైర్‌పర్సన్‌కు కృతజ్ఞతలు తెలిపారు.

# వసంతరావు ఆశయసాధనకై కృషి చేయాలి



**ప్రజాపక్షం/సత్తుపల్లిః** సీపీఎం సత్తుపల్లి పట్టణ కమిటీ ఆధ్వర్యంలో పాకలపాటి వసంతరావు 4వ వర్ధంతి సభను పట్టణ కార్యాలయంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి జిల్లా కమిటీ సభ్యులు శ్రీనివాస్ పూలమాల వేసి నివాళులర్పించారు. పట్టణ కార్యదర్శి కోలికపోగు సర్వేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో జిల్లా నాయకులు మోరంపూడి పాండురంగారావు, జాజిరి శ్రీనివాస్, రావుల రాజబాబు మాట్లాడారు. వసంతరావు సత్తుపల్లిలో పార్టీ నిర్మాణానికి కీలకంగా పనిచేసి, కష్టజీవుల పక్షాన ఉద్యమాలను నడిపిన నేత అని కొనియాడారు. ఆయన ఆశయ సాధనకు పార్టీ శ్రేణులు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో పాకలపాటి మల్లికార్జున్, పాకలపాటి శ్రీనివాసరావు పాకలపాటి ఝాన్సీ ,జాజిరి జ్యోతి, సిపిఎం మండల కార్యదర్శి రమేష్, బడే మియా వెంకటేశ్వరరావు, జిలాని, బెజవాడ లక్ష్మీ నారాయణ, వెంకటేశ్వరావు, ఆలీ పాల్గొన్నారు.

## సమాచార హక్కును దుర్వినియోగం చేస్తున్న అధికారులు




**ప్రజాపక్షం/పాల్వంచ :** మున్సిపల్ రహదారిని ఆక్రమించి అక్రమంగా మేకల షెడ్ నిర్మించారు. దీనితో చుట్టు పక్కల నివసిస్తున్న వారికి దుర్గంధం వెదజల్లుతోందని వెంటనే మేకల షెడ్‌ను తొలగించాలని చేసిన ఫిర్యాదును మున్సిపల్ అధికారులు ఎంత మాత్ర పట్టించుకోవటం లేదని పిండిపోలు సీతాలక్ష్మి విమర్శించారు. స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ మార్కెట్ ఏరియా స్వాతీ స్కూల్ రోడ్ ఏరియాలో గత రెండు సంవత్సరాలుగా ఓ వ్యక్తి మున్సిపల్ రోడ్‌ను ఆక్రమించి మేకల షెడ్ ఏర్పాటు చేశారని అన్నారు. మేకల మల, మూత్ర విసర్జనతో కాలుష్యం పెరిగి, దోమలు, ఈగలు వ్యాప్తి చెంది తీవ్ర దుర్గంధం వెదజల్లుతోందని చెప్పారు. దీనితో చుట్టు పక్కల నివాసం ఉండే వారికి ఇబ్బందిగా మారిందన్నారు. దీనిపై పలుమార్లు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేశామన్నారు. అధికారులు తూతూ మంత్రంగా తనిఖీ చేసి చేతులు దులుపుకొన్నారని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం సమాచార హక్కు చట్టాన్ని ఉపయోగించి మేకల షెడ్డుపై తీసుకొన్న చర్యలపై ఫిర్యాదు చేయగా అక్కడ ఎలాంటి నిర్మాణాలు చేపట్టలేదని అధికారులు తెలిపారని ఆరోపించారు. ఇటు ప్రజలను, అటు చట్టాన్ని నీరు గార్చుతున్న మున్సిపల్ అధికారులపై ఉన్నతాధికారులు తగు విచారణ చేసి చర్యలు తీసుకోవాలని కోరారు.

## అమ్మ రుణం తీర్చుకోలేనిది



**ప్రజాపక్షం/పాల్వంచ :** కుటుంబంలో అమ్మ పాత్ర ఎంతో గొప్పదని, విలువైనదని పాల్వంచ పట్టణ ప్రముఖులు ఎం. ఉమాదేవి అన్నారు. పాల్వం,చ పట్టణ పరిధి గుడిపాడు గ్రామంలో ఆదివాసీ మహిళలను వారి కూతుళ్ళతో కాళ్ళు కడిగి సన్మానం చేయించారు. ఈ సంధర్భంగా ఉమాదేవి మాట్లాడుతూ అమ్మ కుటుంబాన్ని నడిపించటంలో అన్ని విధాలుగా కృషి చేస్తూ తమ పిల్లల భవిష్యత్‌కై సర్వస్వం ధారపోస్తుందని చెప్పారు. తమ సర్వస్వం త్యాగం చేస్తున్న మాతృమూర్తులు అమ్మా నాన్నలని తెలిపారు.వారి త్యాగం వలనే పిల్లలు గొప్పవాళ్ళుగా ఎదగుతారని అన్నారు. అందుకే ఇంటా, బయట అన్నింటా గెలిపించగలిగే అమ్మ గొప్పదనాన్ని చాటి చెప్పేందుకు కూతుళ్ళచే తల్లులకు సన్మానం చేయించామన్నారు. దీనితో తల్లుల దీవెనలు పిల్లలకు అందించేందుకే మా కృషి అన్నారు. ఈ కార్యక్రమంలో సాయి సుహానా, అయాన్స్, ప్రసన్న కుమారి,సిపిఐ జిల్లా నాయకులు నిమ్మల రాంబాబు,పద్మ, సుధారాణి, సుజాత, సుమలత, సుధా, చిట్టెమ్మ, భద్రమ్మ, సావిత్రి, రోజా, లలిత తదితరులు పాల్గొన్నారు.

## సిపిఐ కార్పోరేటర్‌లకు ఘన సన్మానం




**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ పాల్వంచ పరిధి 40, 44 డివిజన్ లలో కార్పోరేటర్‌లుగా గెలుపొందిన సిపిఐ పట్టణ కార్యదర్శి అడుసుమిల్లి సాయిబాబ, సిపిఐ జిల్లా కమిటి సభ్యులు వీసంశెట్టి విశ్వేశ్వరరావులను సిపిఐపట్టణ మాజీ కార్యదర్శి కొమ్మవరపు దాం, ఎంఆర్‌పిఎస్ దండోరా నాయకులు శ్రీనివాస్‌ల ఆధ్వర్యంలో ఆదివారం చంద్రా రాజేశ్వరరావు భవన్‌లో శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా వారికి రాజ్యాంగ నిర్మాత బిఆర్ అంబేద్కర్, శ్రీ వేంకటేశ్వరస్వామి ఫోటోలను బహుకరించారు. అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి వీసంశెట్టి పూర్ణచందర్‌రావు, శనిగారపు శ్రీనివాస్, లాల్‌పాషా, మడుపు ఉపేంద్రాచారి, రామడుగు రామాచారి, కాంగ్రెస్ నాయకులు అట్లూరి సాంబశివరావు, హెచ్.మధు, కొత్తపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

## ధనము కన్నా ప్రజాబలమే గొప్పది



**ప్రజాపక్షం/ కొత్తగూడెం:** ధనం కన్నా ప్రజాబలమే గొప్పదని కార్పోరేటర్ మునిగడప పద్మ పేర్కొన్నారు. కొత్తగూడెం కార్పోరేషన్ పరిధి రామవరం 16వ, డివిజన్‌లో గల నెహ్రూబస్తీ ప్రజల ఆధ్వర్యంలో ఆదివారం సన్మానం ఏర్పాటు చేశారు. ఈ సంధర్భంగా పద్మ మాట్లాడుతూ ఈ డివిజన్ ప్రజల ఆదరాభిమానాలను, నెహ్రూబస్తీ ప్రజల ఆత్మీయతకు మేము ఎల్లప్పుడూ రుణపడి ఉంటామన్నారు. గత మూడు పర్యాయాలు డివిజన్ ప్రజలు మాకు విజయాన్ని అందించి ఆదరాభిమానాలు ఎంతో గొప్పవని నిరూపించారని అన్నారు. ఈ సన్మాన కార్యక్రమంలో బస్తీ పెద్దలు సావిత్రమ్మ, సుమిత్ర, గాయత్రి, సరోజ, మేరక్క, బేబి, బత్తుల పద్మ, శ్రీలక్ష్మి, లావణ్య, మాణిక్యమ్మ, శాంత, సింధు, నాయకులు ఓ నారాయణ, గంగరాజు, తీట్ల దివాకర్, గడిదాసు కుమార్, సుధాకర్, రాజేష్, మండేఅల తదితరులు పాల్గొన్నారు.

## టిజి పాలిసెట్ - 2026పై అవగాహన



**ప్రజాపక్షం/మణుగూరుః** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఉన్నత పాఠశాలలలో 10 వ తరగతి విద్యార్థులకు పబ్లిక్ పరీక్షలపై అవగాహన కల్పించుటకు ఆదివారం తల్లిదండ్రులు, ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి యోగితా రాణా, ఐఏఎస్, టిజి ఎస్‌బిటి ఈటి కమిషనర్ దేవసేన, ఐఏఎస్, కార్యదర్శి పుల్లయ్య ఆదేశాల మేరకు టిజి పాలిసెట్ 2026 పై అవగాహన కల్పించబడింది. రాష్ట్రంలో ప్రవేశపెట్టిన కొత్త డిప్లొమా కోర్సులు మరియు డిప్లొమా పూర్తిచేసిన తర్వాత లభించే ఉద్యోగ అవకాశాలపై ప్రత్యేక వీడియోను ప్రదర్శించారు. గవర్నమెంట్ మోడల్ రెసిడెన్షియల్ పాలిటెక్నిక్ మణుగూరులో ఎలక్ట్రికల్, మెకానికల్, మైనింగ్ బ్రాంచ్‌లతో పాటు కొత్తగా డిప్లొమా ఇన్ కంప్యూటర్ సైన్స్ ఇంజినీరింగ్ కోర్సు ప్రారంభించబడింది. ఏజెన్సీ ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ప్రిన్సిపాల్ సూచించారు. ఈ కార్యక్రమం కళాశాల ఓఎస్‌డి/ప్రిన్సిపాల్ బి. నాగముని నాయక్, ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్ పి.వి.వి. రమణ మూర్తి ఆధ్వర్యంలో నిర్వహించబడింది. ఇన్‌చార్జ్ హెడ్‌లు కె. ప్రతాప్,బి. కృష్ణ, కె. ప్రసాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేసిన ఇన్‌చార్జ్ ప్రిన్సిపాల్, ఇన్‌చార్జ్ హెడ్‌లు, సిబ్బంది సభ్యులను ఓఎస్‌డి అభినందించారు.

## నూతన వధూవరులకు ఆశీర్వాదం



**ప్రజాపక్షం/మణుగూరుః** కారం వెంకటేశ్వర్లు రత్తమ్మ దంపతుల కుమారుడు రవిమౌనికల వివాహ వేడుకలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నూతన దంపతులకు ఆశీస్సులు అందించి, వారి దాంపత్య జీవితం ఆనందం, ఐశ్వర్యం, సుఖశాంతులతో నిండాలని ఆకాంక్షించారు. కుటుంబ విలువలను పరిరక్షించే వివాహ బంధం సమాజానికి బలమైన ఆధారమని ఆయన పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షులు శివ సైదులు, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షులు కృష్ణంరాజు , అప్పారావు, శ్రీను, కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు



**-వెబ్‌సైట్ సమస్యలు పరిష్కరిస్తాం : మంత్రి పొంగులేటి**
**-ఐజెయు వినతికి సానుకూలంగా స్పందించిన మంత్రి**

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** జర్నలిస్టు యూనియన్ల ప్రతిపాదనల మేరకే అక్రిడేషన్ కమిటీల ఏర్పాటు చేయడం జరుగుతుందని రాష్ట్ర రెవెన్యూ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి హామీ ఇచ్చారు. ఆదివారం ఖమ్మంలో మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయంలో జర్నలిస్టుల అక్రిడేషన్, వెబ్‌సైట్, కేబుల్ ఛానెల్స్, చిన్న పత్రికల సమస్యలపై మంత్రి పొంగులేటికి టియుడబ్ల్యూజె (ఐజెయు) జర్నలిస్టు యూనియన్ నాయకుల బృందం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కె. రాంనారాయణ సారధ్యంలో వినతి పత్రం సమర్పించారు. రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోల రాంనారాయణ ఈ సందర్భంగా మంత్రికి అన్ని విభాగాల జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలను వివరించారు. రాష్ట్రంలో 44,709 మంది జర్నలిస్టులకు అక్రిడేషన్ కార్డులు ఇస్తామని చెప్పారని జీవో ప్రకారం చూస్తే 50 శాతం కార్డులు కూడా రావనే గందరగోళం జర్నలిస్టులలో నెలకొందన్నారు. ఫ్రీలాన్సర్, వెటరన్ జర్నలిస్టులకు పెట్టిన నిబంధనలు ఇబ్బందిగా ఉన్నాయన్నారు. వెబ్‌సైట్ ఫార్మెట్ సులభతరంగా లేదని తెలిపారు. జిల్లా అక్రిడేషన్ కమిటీలలో గత సాంప్రదాయం ప్రకారం రిజిస్టర్డ్ యూనియన్ నుంచి లెటర్ పంపితే కమిషన్ కార్యాలయం ఆమోదించి వారిని కమిటీలో సభ్యులుగా తీసుకున్నారని కానీ ఇప్పుడు ఆ విధానం పక్కనపెట్టి కలెక్టర్లకు అధికారం కల్పించారని మంత్రికి వివరించారు. పాత పద్ధతినే కొనసాగించాలని తెలిపారు. జీవో ప్రకారం పెద్ద పత్రికలు, శాటిలైట్ ఛానెల్స్, డెస్క్ జర్నలిస్టుల కార్డులు తగ్గించడం జరిగిందని దీని వల్ల ఇబ్బందులు ఎదురవుతాయన్నారు. చిన్న పత్రికలకు కూడా గతంలో మాదిరిగా కార్డులు రావనే ఆందోళన ఉందన్నారు. కేబుల్ ఛానెల్స్ జర్నలిస్టులకు కూడా అన్యాయం జరుగుతుందన్నారు. పలు అంశాలపై సంబంధించి మంత్రి సానుకూలంగా స్పందించారు. యూనియన్ల ప్రతిపాదన మేరకే అక్రిడేషన్ కమిటీలు ఏర్పాటు చేస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి హామీ ఇచ్చారు. వెబ్‌సైట్‌ను కూడా సరళికరణ చేస్తామని అక్రిడేషన్ల గడువు మరో నెల పొడిగింపు జరుగుతుందన్నారు. అర్హులందరికీ అక్రిడేషన్ కార్డులు ఇస్తామని మంత్రి పొంగులేటి స్పష్టం చేశారు . మంత్రిని కలిసిన వారిలో యూనియన్ రాష్ట్ర కమిటీ సభ్యులు మాటేటి వేణుగోపాల్, మాజీ జిల్లా అధ్యక్షులు వనం వెంకటేశ్వర్లు, యూనియన్ జిల్లా కార్యదర్శి మైసా పాపారావు, జిల్లా ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులు మామిడాల భూపాల్, జర్నలిస్టుల జిల్లా హౌజింగ్ సొసైటీ అధ్యక్షులు కనకం సైదులు, యూనియన్ జిల్లా ఉపాధ్యక్షులు మోహినుద్దీన్, జిల్లా కోశాధికారి నాగండ్ల శివానంద, ఖమ్మం నగర అధ్యక్ష, కార్యదర్శులు చెరుకుపల్లి శ్రీనివాస్, జనార్ధన్‌చారి, జిల్లా నాయకులు యేగినాటి మాధవరావు, ఏలూరి వేణుగోపాలరావు తదితరులు పాల్గొన్నారు.

# ప్రశాంతంగా గురుకుల ప్రవేశ పరీక్ష

**ప్రజాపక్షం/ ఖమ్మం అర్బన్ :** తెలంగాణ సాంఘిక సంక్షేమ గురుకులాల్లో ప్రవేశానికి నిర్వహించిన పరీక్ష జిల్లాలో ఆదివారం ప్రశాంతంగా జరిగింది. 2025 26 విద్యా సంవత్సరానికి సంబంధించి ఐదవ తరగతి, ఆరు నుంచి తొమ్మిదవ తరగతి వరకు కామన్ ప్రవేశ పరీక్ష నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా 17 సెంటర్లలో ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1గంట వరకు నిర్వహించారు. ఇట్టి ప్రవేశ పరీక్షకు జిల్లాలో 6,346 మంది విద్యార్థులు హాజరు కావాల్సి ఉండగా 5,997 మంది విద్యార్థులు హాజరయ్యారు. 349 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. 94.50 శాతం నమోదైంది. స్పోర్ట్ ఆఫీసర్ బి. రుతుమణి పరీక్షా కేంద్రాలను సందర్శించి పరీక్ష నిర్వహణను పరిశీలించారు.



# బిజీ కొత్తూరులో నవోదయకు అంకురార్పణ




**ప్రజాపక్షం/అశ్వాపురం:** మండల పరిధిలోని మొండికుంట గ్రామ పంచాయితీలోని భీముని గుండం కొత్తూరు గ్రామంలో నెలకొల్పనున్న నవోదయ విద్యాలయానికి అంకురార్పణ పడనుంది. ఇప్పటికే ఈ గ్రామంలో సేకరించిన 997 సర్వే నెంబర్‌లోని 33 ఎకరాల భూమిని రాష్ట్ర ప్రభుత్వం, కేంద్ర ప్రభుత్వానికి అందజేయడం జరిగింది. ఇట్టి భూమిని అప్పజెప్పడమే తడువుగా నవోదయ విద్యాలయ నిర్మాణానికి సుమారు 80 కోట్ల రూపాయల అంచనా వ్యయంలో కేంద్రీయ విద్యాలయాల నిర్మాణంలో అగ్రగామి సంస్థ అయిన ఎన్‌బిసిసి నిర్మాణ సంస్థకు ఈ విద్యాలయ నిర్మాణ బాధ్యతను అప్పజెప్పడం జరిగింది. ఈఎన్‌బిసిసి సంస్థ దేశంలో ప్రసిద్ధిగాంచిన ఒరిస్సాలోని చంబల్పూర్ ఐఐటి, మణుగూరు హెవీ వాటర్ ప్లాంట్, ఎన్నో ప్రసిద్ధిగాంచిన కేంద్రీయ విద్యాలయాలను నిర్మించిన సంస్థ ఇప్పటికే ఈ స్థలం వరకు వెళ్లడానికి కొత్తగూడెం మణుగూరు రహదారి నుండి బీజీ కొత్తూరు మీదుగా 2.5 కిలోమీటర్ల రహదారి నిర్మాణానికి నిధులు మంజూరై పనులు జరుగుతున్నాయి. విద్యుత్ సౌకర్యం కోసం నిరంతరాయంగా త్రీ ఫేజ్ విద్యుత్ ఉండేలాగా 11కెవి విద్యుత్ లైన్‌కు ప్రతిపాదనలు పంపడం జరిగింది. కాగా ఆదివారం ఎన్‌బిసిసి నిర్మాణ సంస్థ ప్రతినిధులు నవోదయ విద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని పరిశీలించారు. విద్యుత్, నీటి సదుపాయాలు ఏర్పాటు కాగానే నిర్మాణం ప్రారంభిస్తామని తెలిపారు.

# శంకరయ్య మృతదేహానికి నివాళి

**ప్రజాపక్షం/అశ్వాపురం:** మొండికుంట గ్రామానికి చెందిన సీనియర్ హమాలి మేస్త్రీ మండలంలోని ఉన్న హమాలి కార్మికులకు ఉపాధి కల్పించి ఎంతో మందికి కల్పించి మేస్త్రీలుగా తీర్చిదిద్దిన సామకూరి శంకరయ్య అనారోగ్య కారణంగా మృతి చెందడం బాధకరమని సిపిఐ, ఏఐటియుసి నాయకులు అన్నారు. ఆదివారం ఉదయం వారి నివాసానికి వెళ్లి సామకూరి శంకరయ్య మృతదేహాన్ని సందర్శించి వారి పార్థివ దేహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈకార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు కమటం వెంకటేశ్వర్లు, మొండికుంట బిల్డింగ్ వర్కర్స్ యూనియన్ గౌరవ అధ్యక్షులు సర్వకృష్ణ, దేవారపు దేవేంద్ర, దేవల్ల సంతత, వేపూరి వెంకన్న, కోడి వెంకటేష్, తులసి, ఆనందరావు, ఆకుల అండయ, తోట మల్లయ్య, జంలాల రాముము, గలతోచి సాంబశివరావు, తదితరులు పాల్గొన్నారు.



# మున్సిపల్ పాలకవర్గానికి సన్మానం

**ప్రజాపక్షం/సత్తుపల్లి:**సత్తుపల్లి మున్సిపల్ నూతన పాలకవర్గాన్ని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖ మాత్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదివారం ఘనంగా సన్మానించారు. ఖమ్మంలోని పొంగులేటి నివాసంలో సత్తుపల్లి ఎమ్మెల్యే డా.మట్టా రాగమయి దయానంద్ , మున్సిపల్ చైర్మన్ రెహానా కమల్ పాషా ,వైస్ చైర్మన్ బొంతు సుమలతలతో పాటు మున్సిపల్ కౌన్సిలర్స్ కి సన్మానం చేసి, అభినందనలు, శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం నూతన పాలకవర్గంతో కలిసి తేనీటి విందు స్వీకరించారు. నమ్మకంతో గెలిపించిన ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ సత్తుపల్లి మున్సిపాలిటీని అభివృద్ధి పథంలో నడిపించాలని సూచించారు.



# కాంగ్రెస్ కార్పోరేటర్‌కు సన్మానం

**ప్రజాపక్షం/పాల్వంచ :** కొత్తగూడెం మున్సిపల్ కార్పోరేషన్ 5వ, డివిజన్ నుండి కాంగ్రెస్ పార్టీ నుండి పోటీ చేసి కార్పోరేటర్‌గా విజయం సాధించిన నూకల సరిత, కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నూకల రంగారావులను టిపిసిసి ఎస్‌సి సెల్ రాష్ట్ర కన్వీనర్ గద్దల రమేష్ ఆదివారం శాలువా పూలమాలలతో ఘనంగా సన్మానించారు. ఈ సంధర్భంగా రమేష్ మాట్లాడుతూ ప్రజల అభిమానంతో విజయాన్ని సాధించారని అన్నారు. డివిజన్‌లో నెలకొన్న సమస్యలను పరిష్కరించి రాబోయే తరాలకు ఆదర్శం కావాలని ఆకాంక్షించారు. తాగునీరు, డ్రైనేజీలు, పారిశుద్ధ్యం తదితర మౌళిక వసతుల కల్పనకు పాటుపడాలన్నారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలో లేని సమయంలో అధికార బిఆర్‌ఎస్‌తో ఎన్నో అవమానాలను, కష్టాలను భరిస్తూ వచిచన నూకల రంగారావు ధైర్యంతో ముందగు వేసి కాంగ్రెస్ పార్టీని అధికారంలోకి తీసుకురావటానికి చేసిన కృషి మరచిపోలేనిదన్నారు. నూకల రంగారావు దంపతులు 5వ, డివిజన్‌ను అభివృద్ధిలో నెంబర్ వన్ స్థానంలో నిలపాలని కోరారు. ఈ కార్యక్రమంలో దండోరా శ్రీను, నాయకులు తదితరులు పాల్గొన్నారు.



# సిఆర్‌పి యూనియన్ తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షునిగా సేవ్యా నాయక్

**ప్రజాపక్షం/చంద్రుగొండ:** సిఆర్‌పి ఆత్మీయ సమ్మేళన కార్యక్రమం ఆదివారం హైదరాబాద్ లోని సత్యనారాయణ భవన్‌లో ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో నూతన రాష్ట్ర కమిటీని ఎన్నుకున్నారు. సిఆర్‌పి రాష్ట్ర అధ్యక్షులుగా పాడ్య నాగేశ్వరరావు, రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బానోత్ సేవ్యా నాయక్ ఎన్నికయ్యారు. ఈ ఎన్నిక సమావేశానికి ముఖ్యఅతిథిగా మాజీ ఎంఎల్‌ఏ, సిపిఐ జాతీయ కార్యదర్శి చాడ వెంకటరెడ్డి, ఏఐటియుసి రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఎస్ బాలరాజు, ఎం నరసింహ, ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి కడారి సునీల్, తెలంగాణ స్టేట్ వర్కింగ్ కమిటీ మెంబర్‌లు, తదితరులు పాల్గొన్నారు.




# పుష్పాలంకరణ వేడుకలో పాల్గొన్న కోరం

**ప్రజాపక్షం/కారేపల్లి:** మండల పరిధిలోని చిన్నమడెంపల్లి గ్రామ పంచాయితీలో గల పెద్ద మడెంపల్లి గ్రామంకు చెందిన ఎంఎల్‌ఏ మేనకోడలు సోది సింధు, కోటేశ్వర రావు కుమార్తె ఉదయ శ్రీ పుష్పలంకరణ వేడుకకు కుటుంబ సమేతంగా ఇల్లందు ఎంఎల్‌ఏ కోరం కనకయ్య హాజరై, పట్టువస్త్రాలను అందించి, ఆశీర్వదించారు. ఈకార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ నాయకులు కోరం సురేందర్, ఇల్లందు మార్కెట్ కమిటీ ఛైర్మన్ బానోత్ రాంబాబు, ఇల్లందు మండల మాజీ వైస్ ఎంపిపి మండలరాం మహేష్, మాజీ మున్సిపల్ ఛైర్మన్ యదలపల్లి అనసూర్య, నాయకులు మడుగు సాంబమూర్తి, పులిగండ్ల మాధవరావు, బోళ్ళ సూర్యం, జనగం కోటేశ్వరరావు, సర్దార్, సర్పంచ్ పాయం స్వాతి, మాజీ సర్పంచ్ కల్తీ పద్మ, బండి ఆనంద్, ఈసం లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.



# ఇల్లందు డిఎస్‌పిని మర్యాదపూర్వకంగా కలిసిన దోసపాటి

**ప్రజాపక్షం/అశ్వాపురం:** ఇల్లందు డిఎస్‌పిగా వెంకన్న బాబు ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టారు. ఈసందర్భంగా డిఎస్‌పి కార్యాలయంలో దోసపాటి రంగారావు చారిటబుల్ ట్రస్ట్ నిర్వాహకులు, శివ కామేశ్వరి గ్రూప్స్ డైరెక్టర్ దోసపాటి పిచ్చేశ్వరరావు మర్యాపూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా పూలబొకే అందజేసి, శుభాకాంక్షలు తెలిపి, జ్ఞాపికను అందజేశారు. ఈసందర్బంగా డిఎస్‌పి వెంకన్న బాబు వ్యాపారంగంలో జిల్లాలో అగ్రగామిగా రాష్ట్రంలో గొప్ప గొప్ప వ్యాపార సంస్థల్లో భాగంగా వెలుగొందుతున్న పిచ్చేశ్వరరావుకు ధన్యవాదాలు తెలియజేశారు.

